క్లుప్తంగా

ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన కిషన్



ఏసీపీ బంటు కిషన్‌కు స్వాగతం పలుకుతున్న సీఐ లక్ష్మారెడ్డి, ఎస్‌ఐ వీరబ్రహ్మం

చేవెళ్ల: చేవెళ్ల ఏసీపీగా బి కిషన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగుల బదిలీలో భాగంగా చేవెళ్ల ఏసీపీగా పనిచేసిన పి. ప్రశాంత్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో డీఎస్పీ టీఎస్ లెవల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బంటు కిషన్‌ను చేవెళ్ల ఏసీపీగా బదిలీ చేశారు. చేవెళ్లకు వచ్చిన ఆయన వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఏసీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సీఐ లక్ష్మారెడ్డి, ఎస్‌ఐ వీరబ్రహ్మంలు స్వాగతం పలికారు.

బీజేపీలో చేరనున్న చేవెళ్ల ఎంపీపీ

చేవెళ్ల: చేవెళ్ల మండల ఎంపీపీ మల్గారి విజయ లక్ష్మీరమణారెడ్డి కేజీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సభలో గురువారం చేరికల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఈటల రాజేందర్ సమక్షంలో చేరనున్నట్లు బుధవారం ఆమె తెలిపారు. బీఆర్‌ఎస్‌లో ఎమ్మెల్యే కాలె యాదయ్య తీరు నచ్చకపోవడంతోనే తాను పార్టీ మారుతున్నానని స్పష్టం చేశారు. తనతోపాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, ఇతర అనుబంధ కమిటీల నాయకులు, పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్‌ను వీడనున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపునకు ఎంతో కష్ట పడ్డానన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే తనతో పాటు కార్యకర్తల్ని గుర్తించకపోవడం బాధాకరం. అందుకే బీఆర్‌ఎస్‌లో కొనసాగలేమని, భవిష్యత్ రాజకీయం బీజేపీతోనే ఉంటుందన్నారు.

కౌకుంట్లలో బీఆర్‌ఎస్ నుంచి..

కౌకుంట్ల గ్రామంలో బీఆర్‌ఎస్ రైతు సంఘం అధ్యక్షుడు నాగార్జున్‌రెడ్డి తన అనుచరులు 50 మందితో కలిసి బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. చేవెళ్ల ఎంపీపీ ఎం. విజయలక్ష్మీరమణారెడ్డి వెంట తాము కూడా బీఆర్‌ఎస్‌ని వీడి బీజేపీలో చేరుతున్నామన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వెంట పనిచేసేందుకు బీజేపీలోకి మారుతున్నట్లు వారు పేర్కొన్నారు.


ఘనంగా వసంత పంచమి



శ్రీచైతన్య పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసంలో ఉపాధ్యాయులు

షాబాద్: చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలంటే విద్య తప్పనిసరని షాబాద్ శిశుమందిర్ పాఠశాలలో షైక్ శనిక్ ప్రముఖులు భూషణ్, జిల్లా కార్యదర్శి దశరథ్‌రెడ్డి, నాగర్‌గూడ శ్రీచైతన్య హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్‌లు పేర్కొన్నారు. బుధవారం మండలంలో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

కొందుర్గు: ఈ నెల 16న చేపట్టనున్న గ్రామీణ బంద్‌కు అందరూ సహకరించి జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య కోరారు. బుధవారం మండలంలోని పుల్సుమామిడి కూరగాయల సంతలో గ్రామీణ బంద్‌కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో కూలీలకు కనీసవేతనం, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులకు విపరీతంగా ధరలు పెంచడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ప్రభుత్వ కళ్లు తెరిపించేందుకు గ్రామీణ బంద్ చేపడుతున్నామని అన్నారు. ఐఏటీయూసీ మండల కమిటీ అధ్యక్షుడు నరసింహ, రామచంద్రయ్య, యాదయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.

నిరుపయోగంగా సిబ్బంది క్వార్టర్స్!

శిథిలావస్థకు చేరిన భవనాలు ● ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దుస్థితి ● పట్టించుకోని అధికారులు

మొయినాబాద్: 24 గంటలపాటు రోగులకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వ ప్రాథమిక కేంద్రం ఆవరణలో వైద్య సిబ్బంది కోసం క్వార్టర్స్ నిర్మించారు. ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం అప్పటి నుంచి ఖాళీగా ఉండేది. కనీసం దీని నిర్వహణను పట్టించుకోకపోవడంతో కూలిపోయే దుస్థితికి చేరింది. మొయినాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది అక్కడే ఉండటం కోసం ఐదు క్వార్టర్స్ నిర్మించారు. అప్పట్లో వాటిలో ఉండటం కోసం అన్ని వసతులు కల్పించారు. కానీ సిబ్బంది ఎవరూ వాటిలో ఉండకపోవడంతో నిరుపయోగంగా తయారైంది. ఈ విషయంలో వైద్యాధికారులు, సిబ్బంది, ఉన్నతాధికారులు వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో అవి పూర్తిగా శిథిలావస్థకు చేరాయి.

మరమ్మతులు చేసి...

ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉన్న సిబ్బంది క్వార్టర్స్‌ను ఆరేళ్ల క్రితం అప్పటి జిల్లా కలెక్టర్ వాణి ప్రసాద్ సందర్శించారు. ఒక క్వార్టర్స్ భవనానికి మరమ్మతులు చేసి గర్భిణుల కోసం వినియోగించాలని నిధులు మంజూరు చేశారు. దీంతో ఒక భవనానికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. మరో క్వార్టర్స్ భవనంలో మూడేళ్ల క్రితం ఆయుర్వేద ఆసుపత్రిని కొనసాగించారు. అది కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఆయుర్వేద ఆసుపత్రిని కూడా అందులో నుంచి తీసివేశారు.



మొయినాబాద్ పీహెచ్‌సీ ఆవరణలో క్వార్టర్స్ పరిస్థితి

మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం..

మొయినాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం పీహెచ్‌సీ ఆవరణలోని సిబ్బంది క్వార్టర్స్‌ను కూల్చివేసి రెండు వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టారు. ఇక మిగిలిన రెండు క్వార్టర్స్ భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. ఆ రెండు భవనాలకైనా మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

నందిగామ: సమాజంలో ప్రతిఒక్కరూ దైవ చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. నందిగామలో శ్రీ సాయి శివ రామాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవ పూజలు ఆలయ నిర్మాణ దాతల ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన కీర్తి శేషులు తాండ్ర శ్యాంసుందర్ రెడ్డి కుమారులు రామకృష్ణా రెడ్డి, గోపాల్‌రెడ్డిలు అత్యద్భుతంగా దేవాలయాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు తాండ్ర అర్చన గోపాల్ రెడ్డి, తాండ్ర అమూల్య రామకృష్ణ రెడ్డి దంపతులు, జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, ఎంపీటీసీలు దేపల్లి కుమార్, చంద్రపాల్ రెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింహా యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో..

చేగూరులోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంపతులు ప్రియాంక శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం నిర్మించి 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీశైలం, మధు, నరేశ్, శ్రీకాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలె యాదయ్య తీరు బాధాకరం

- ప్రవర్తన నచ్చకే కాంగ్రెస్‌లో చేరుతున్నాం
- సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేశ్



మాట్లాడుతున్న మద్దూరు మల్లేశ్, స్వరూప నర్సింహులు

షాబాద్: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పనితీరు నచ్చకే కాంగ్రెస్‌లో చేరుతున్నామని షాబాద్ సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేశ్, సర్దార్ నగర్ మాజీ సర్పంచ్ మునగపాటి స్వరూప నర్సింహులు పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరు మల్లేశ్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన కాంగ్రెస్‌లో తమ అనుచరులతో కలిసి చేరుతున్నట్లు ప్రకటించారు. గ్రామ పంచాయతీ భవనం నిర్మిస్తే తనకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించలేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే కారణంగా రూ.30 లక్షల వరకు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేయించానని ఆవేదన వ్యక్తం చేశారు. తనను పక్కనపెట్టి కొత్త వారిని వెంట తిప్పుకొని వారికి నిధులు మంజూరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలోకి వస్తున్న కొత్త వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తు సీనియర్లను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో గుర్తింపు లేకపోవడంతోనే పార్టీ మారుతున్నట్లు వారు స్పష్ట చేశారు. సర్దార్‌నగర్ మాజీ సర్పంచ్ మునగపాటి సర్వూప నర్సింహులు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌లను అప్పుల పాలు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు తమ్మలి రవీందర్, మంగలి చెన్నయ్య, వెంకట్ రెడ్డి, చల్లా సంతోష్‌రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు

చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి



మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మొయినాబాద్ రూరల్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమని చేవెళ్ల కన్వీనర్ మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం అజీజ్‌నగర్ చౌరస్తాలో మాధవరెడ్డి కాంప్లెక్స్‌లో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపుఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపియాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మాజీ శాసన సభ్యుడు కెఎస్ రత్నం, రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ శ్రీరామ్‌నగర్ ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బంటు జ్ఞానేశ్వర్, ఎన్కెపల్లి భీమేందర్‌రెడ్డి, అశోక్‌యాదవ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

ఏఓ మధుసూదన్



విశ్వనాథ్‌పూర్‌లో అవగాహన కల్పిస్తున్న మధుసూదన్

కొందుర్గు: పీఎం కిసాన్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఓ మధుసూదన్ సూచించారు. బుధవారం మండలంలోని విశ్వనాథ్‌పూర్‌లో పీఎం కిసాన్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విధిగా ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. ఆధార్, ఫోన్ నెంబర్‌ను లింక్ చేయించాలని పేర్కొన్నారు. ఆధార్ లింక్ చేయకపోవడం వల్ల చాలమంది రైతులు పీఎం కిసాన్ డబ్బులు జమకావడం లేదని కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఆధార్ కార్డు లింక్ ఉన్న ఖాతాలో డబ్బులు జమ అవుతాయని, కుటుంబంలో ఒకరికి మాత్రమే పీఎం కిసాన్ అందుతుందని సూచించారు. ఆదాయపు పన్ను చెల్లించే రైతులకు పీఎం కిసాన్ పథకం వర్తించదని స్పష్టం చేశారు. ఏఈఓ శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.

విశ్వేశ్వర్‌రెడ్డిపై దాడి సమంజసం కాదు

బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి

శంకర్‌పల్లి: చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశేశ్వర్‌రెడ్డిపై దాడి చేయడం సమంజసం కాదని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహ వేడుకకు హాజరై తిరిగి వెళ్తున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై జనవాడ గేటు వద్ద బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ గుండాలు దాడికి దిగటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కారుపై కర్రలతో దాడి చేయడంతో పాటు ఆయనపై దాడి చేసే యత్నం చేశారని తెలిపారు. సమయానికి పోలీసులు ఉన్నందునా ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోలేదని తెలిపారు. కాగా జనవాడ గ్రామంలో జరిగిన ఇరు వర్గాల దాడులకు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు ఎటువంటి సంబంధం లేదన్నారు. రాజకీయ లబ్ధి కోసం కొద్ది మంది తమ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకుడు సురేశ్, జైరాంరెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తలకొండపల్లి: సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వాటర్ ట్యాంక్‌లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవునిపడకల్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు జోగు రమేశ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కసిరెడ్డి తన ఎమ్మెల్యే నిధుల నుంచి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూర్ చేశారని చెప్పారు. మాజీ సర్పంచ్ శ్రీశైలం, ఎంపీటీసీ రమేష్, జగ్గారెడ్డి, భిక్షపతి, శంకర్, రమేష్, నవీన్, పాండు, కృష్ణయ్య, శ్రీను, మల్లేశ్ పాల్గొన్నారు.

మోదీతోనే దేశ అభివృద్ధి

బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్



కరపత్రాలను పంపిణీ చేస్తున్న రవీందర్

యాచారం: ప్రధాని నరేంద్ర మోదీతోనే దేశ భద్రత, అభివృద్ధి సాధ్యమని బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్ పేర్కొన్నారు. 'గావ్ చలో అభియాన్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి కుర్మిద్ద గ్రామంలో బూత్ స్థాయి కమిటీల సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి మంజూరు చేస్తున్న నిధులు, అభివృద్ధి పనులపై చర్చించారు. మంగళవారం రాత్రి అక్కడే బస చేసి బుధవారం ఉదయం గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటువేసి మూడోసారి నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. అనంతరం ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధికార ప్రతినిధి మల్లేశ్, బూత్ అధ్యక్షుడు ప్రవీణ్, శ్రీనువాస్‌గౌడ్, నాయకులు వెంకటేశ్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్, ఎంపీడీఓలు



ఎంపీడీఓ అరుంధతి



తహసీల్దార్ రవీందర్‌రెడ్డి

నందిగామ: నందిగామ మండల తహసీల్దారు అయ్యప్ప బుధవారం బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో జిల్లాని యాచారం తహసీల్దారుగా వెళ్లారు. హైదరాబాద్ జిల్లా రేరాలో తహసీల్దారుగా పనిచేస్తున్న రాజేశ్వర్ నందిగామ తహసీల్దారుగా బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. నూతన తహసీల్దారు రాజేశ్వర్‌కు కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

ఎంపీడీఓగా సుమతి బాధ్యతల స్వీకరణ..

నందిగామ ఎంపీడీఓగా పనిచేసిన బాల్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఎంపీడీఓగా బదిలీపై వెళ్లగా, సంగారెడ్డి జిల్లాలో పనిచేసిన సుమతి నందిగామ ఎంపీడీఓగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

కొత్తూరు నూతన ఎంపీడీవోగా అరుంధతి

కొత్తూరు: కొత్తూరు మండల ఎంపీడీవోగా అరుంధతి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన శరత్‌చంద్రబాబు మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌కు బదిలీ చేశారు. కొత్తూరు మండల నూతన తహసీల్దార్‌గా రవీందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగా ఇక్కడ విధులు నిర్వహించిన జానకి హయత్‌నగర్‌కు బదిలీపై వెళ్లారు.



కేశంపేట: ఎంపీడీఓ వాణిని సన్మానిస్తున్న సిబ్బంది

కొందుర్గులో..

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో పనిచేస్తున్న తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ మహేష్‌బాబు రెండు రోజుల క్రితం బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ఏఓగా విధులు నిర్వహిస్తున్న జగదీశ్వర్ జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్‌గా బుధవారం విధుల్లో చేరారు. పెబ్బేర్ మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ జిల్లేడ్ చౌదరిగూడ ఎంపీడీఓగా బాధ్యతలు తీసుకున్నారు.

ఎంపీడీఓకు సన్మానం

కేశంపేట: మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని శామీర్‌పేట ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న వాణీ ఎన్నికల బదిలీలో భాగంగా రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేశంపేట ఎంపీడీఓగా బుధవారం ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న రవిచంద్రకుమార్‌రెడ్డి నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. దీంతో కార్యాలయ సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శులు ఆమెను పూల మాల వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీఓ నర్సింలు, ఇన్‌చార్జి ఏపీఓ అజీజ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నందిగామ: నూతన తహసీల్దారును సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా లావణ్య

మంచాల: జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మంచాల మండలం ఆగాపల్లికి చెందిన దూసరి లావణ్య నియమితులయ్యారు. బుధవారం ఆ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ.. లావణ్యకు నియామకపత్రం అందజేశారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందన్నారు. లావణ్య మాట్లాడుతూ.. పార్టీ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను వందశాతం నేరవేరుస్తామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఐ విష్ణువర్ధన్‌రెడ్డికి సన్మానం



సీఐని సత్కరిస్తున్న నాయకులు

మాడ్గుల: మాడ్గుల నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన విష్ణువర్ధన్ రెడ్డిని బుధవారం స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ విష్ణువర్ధన్ రెడ్డిని పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ విష్ణువర్ధన్ రెడ్డిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూదిని కొండల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాములు, స్థానిక నాయకులు పర్వతాలు, కిరణ్, శేఖర్, నర్సింహ, రాజు తదితరులు ఉన్నారు.

వీరజవాన్లకు ఘన నివాళి



చేవెళ్ల: శ్రీచైతన్య కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నివాళి

చేవెళ్ల: విదేశీ సంస్కృతి వీడి, భారతీయ సంస్కృతి సంప్రదాయలను ఆచరించాలని ఏబీవీపీ నగర కార్యదర్శి మహిపాల్ అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని శ్రీచైతన్య కళాశాలలో బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో పుల్వామా దాడుల్లో వీర మరణం పొందిన వీర జవాన్‌లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలెంటైన్స్ డే పేరిట అనేక మంది అమ్మాయిలు బలవన్మరణాలకు, అత్యాచారాలకు గురవుతున్నారని చెప్పారు. మన దేశ విలువలను పెంచేలా దేశభక్తితో ముందుకు సాగాలన్నారు. నందిని, శివ, కార్తిక్ తరుణ్, శివ, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్: పుల్వామా దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు బుధవారం పట్టణంలోని పరిగి రోడ్డులోని సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద మైదానంలో న్యూపవర్ కుంగ్‌ఫూ విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అకాడమి మాస్టర్స్ బాల్‌రాజ్, అహ్మద్‌ఖాన్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులు అమర వీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలు మరువలేనివన్నారు.



షాద్‌నగర్: నివాళులర్పిస్తున్న విద్యార్థులు